# 'సీతారామ' జలాలను భద్రాద్రి జిల్లాకే ముందివ్వాలి

- ముగ్గురు 'ఖమ్మం' మంత్రులు 'భద్రాద్రి'కి అన్యాయం చేస్తున్నారు
- రూ.18 వేల కోట్లతో 'సీతారామ'ను నిర్మించిన ఘనత కేసీఆర్‌దే
- ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించింది
- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల ఆందోళనలు



భద్రాద్రి జిల్లాకే మొదటగా నీళ్లు ఇవ్వాలంటూ ఇల్లెందు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (నమస్తే తెలంగాణ): సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకే ముందుగా అందించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. స్థానిక రైతులకు నీళ్లివ్వకుండా పొరుగు జిల్లాలకు తరలిస్తే చూస్తూ ఊరుకోబోమని, మరో ఉద్యమానికి సిద్ధమవుతాయని స్పష్టం చేశారు. సీతారామ జలాలను మొదటగా భద్రాద్రి జిల్లాకు ఇవ్వకుండా ఇతర జిల్లాలకు తరలించడాన్ని నిరసిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు జిల్లాలోని పార్టీ శ్రేణులు సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని తహసీల్ కార్యాలయాల ఎదుట రైతులతో కలిసి ధర్నాలు, ఆందోళనలు, బైక్ ర్యాలీలు చేపట్టి అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకు అంకురార్పణ చేశారని తెలిపారు. భద్రాద్రి జిల్లాలోలోని అశ్వాపురం మండలం బీజీకొత్తూరు వద్ద దుమ్ముగూడెం ఆనకట్టపై సీతారామ ప్రాజెక్టును, సీతమ్మ బరాజ్‌ను ప్రారంభించారని గుర్తుచేశారు. రూ.18 వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టును 90 శాతం నిర్మించారని, ఇంతలో వచ్చిన కాంగ్రెస్ పాలకులు.. సీతారామ ప్రాజెక్టు ఫలాలు భద్రాద్రి జిల్లాకు అందకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు సీతారామ జలాలను మొదటగా భద్రాద్రి జిల్లాకు అందించకుండా తమ జిల్లాలకు తీసుకెళ్లాలని చూస్తున్నారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు వద్ద వైరా లింక్ కెనాల్ ద్వారా సీతారామ జలాలను నాగార్జున సాగర్‌కాలువలో కలిపి, సాగర్ ఆయకట్టుకు, ఆంధ్రాలోని ఆయకట్టుకు అందించారని మండిపడ్డారు.



రంగారెడ్డి జిల్లా కుంట్లూరులోని ఓ రేషన్ దుకాణం వద్ద సరుకులు తీసుకుంటున్న స్థానికులు

# ఆరుసార్లకు బదులు.. మూడుసార్లు తూకం

- రేషన్ దుకాణాల వద్ద తగ్గిన బారులు
- ఊపిరి పీల్చుకున్న రేషన్‌కార్డుదారులు

నమస్తే ఎఫెక్ట్

పెద్దఅంబర్‌పేట, జూన్ 9: ఆరుసార్లకు బదులు.. మూడుసార్లు తూకం వేయడంతో రేషన్ దుకాణాల వద్ద కాస్త రద్దీ తగ్గడంతో కార్డుదారులకు ఉపశమనం కలిగింది. 'మూణ్నెళ్ల బియ్యం.. ఆరుసార్లు తూకం' శీర్షికన ఈనెల 3న నమస్తే తెలంగాణ ప్రధాన సంచికలో ప్రచురితమైన కథనానికి పౌరసరఫరాల అధికారులు స్పందించారు. రేషన్ దుకాణాల ద్వారా మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని గతంలో ఆరుసార్లు తూకం వేస్తుండగా.. దాన్ని ప్రస్తుతం మూడుసార్లు తూకం వేసి అందిస్తున్నారు. గతంతో పోలిస్తే సగం సమయం ఆదా అవుతున్నదని లబ్ధిదారులు చెప్తున్నారు. రేషన్ దుకాణాల వద్ద కొంత లైన్లు తగ్గినా.. మరింత వేగంగా బియ్యం అందించాలని, ఒకేసారి థంబ్, తూకంతో మూడు నెలల బియ్యం ఇస్తే బాగుంటుందని కోరుతున్నారు.

**ఆరు నుంచి మూడుకు..**

ప్రతినెలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కోటా బియ్యాన్ని ఒకే తూకంలో ఇచ్చేవారు. జూన్ నెల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బియ్యం కోటాలను వేర్వేరుగా తూకం వేస్తున్నారు. ఫలితంగా వేర్వేరుగా వేలిముద్రలు పెట్టాల్సి ఉండగా, వేర్వేరు స్లిప్పులు వచ్చేవి. అలా మూడు నెలల బియ్యానికి ఆరుసార్లు తూకం, ఆరుసార్లు వేలిముద్రలు వేయాల్సిన పరిస్థితి. ఆరు స్లిప్పులు చేతిలో పెట్టేవారు. 'నమస్తే' కథనానికి స్పందించిన అధికారులు ప్రతినెలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కోటాలకు ఒకేసారి తూకం వేసేలా వెసులుబాటు కల్పించారు. అంటే జూన్‌కు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బియ్యం కోటాకు ఒకేసారి వేలిముద్ర తీసుకుని బియ్యాన్ని ఒకేసారి తూకం వేస్తున్నారు. మూడు నెలలకు సంబంధించిన బియ్యం కోటా కోసం మూడుసార్లు వేలిముద్రలు వేసి, మూడు సార్లు తూకం చేసేలా ఏర్పాట్లు చేయడంతో లబ్ధిదారులకు కొంత ఉపశమనం కలిగింది. అయినప్పటికీ రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులు బారులు తీరే పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఒకేసారి తూకంతో ముణ్నెళ్ల బియ్యం అందించే ఏర్పాట్లు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## 30 వరకు రేషన్ బియ్యం పంపిణీ

**మూడు నెలల కోటా పంపిణీపై సివిల్ సప్లై నిర్ణయం**

హైదరాబాద్, జూన్ 9(నమస్తే తెలంగాణ): రేషన్ బియ్యం పంపిణీని ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగిస్తున్నట్టు పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. గతంలో మాదిరిగానే ఈ నెల 15వ తేదీ వరకే పంపిణీ ముగుస్తుందనే ప్రచారం వాస్తవం కాదని తెలిపింది. 30వ తేదీ వరకు అన్ని రేషన్ షాపులు తెరిచే ఉంటాయని పేర్కొంది.

## ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చింది కేసీఆరే



**ఆయనకు ఎన్ఆర్ఐలు అండగా నిలువాలి: కర్నె**

హైదరాబాద్ జూన్ 9 (నమస్తేతెలంగాణ): ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రవాసీ తెలంగాణవాసులు అండగా నిలువాలని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కోరారు. అమెరికాలోని ఓహియోలో బీఆర్ఎస్ యూఎస్‌ఏ అడ్వైజరీ బోర్డు చైర్మన్ తన్నీరు మహేశ్ ఆధ్వర్యంలో 'బీఆర్ఎస్ యూఎస్‌ఏ సక్సెస్ మీట్'ను నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రసమయి, కర్నె ప్రభాకర్ హాజరయ్యారు. అమెరికాలో నివసిస్తున్న తెలంగాణవాసులు పురిటిగడ్డ అభివృద్ధికి పునరంకితం కావాలని కర్నె కోరారు. అంతకుముందు మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి నివాళుర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్నారై విభాగం ప్రధాన కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## • మహేశ్ బిగాలతో సింగపూర్ ఎన్నారైల భేటీ



బీఆర్ఎస్ ఎన్నారై గ్లోబల్ కో-ఆర్డినేటర్ మహేశ్ బిగాలతో సింగపూర్‌లోని ప్రవాసీ తెలంగాణవాసులు భేటీ అయ్యారు. మహేశ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రజతోత్సవాలను సింగపూర్‌లోనూ నిర్వహించాలని సంకల్పించినట్టు చెప్పారు. కార్యక్రమంలో రంజిత్, రజనీకాంత్, శ్రీనివాస్, జితేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, సమ్మయ్య, అలెక్స్, రవీంద్ర, మణికంఠ, శివ, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో సీతక్క రాజ్యాంగం: సతీశ్‌రెడ్డి



హైదరాబాద్ జూన్ 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి రాజ్యాంగం.. ములుగులో సీతక్క రాజ్యాంగం నడుస్తున్నదని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మంత్రి సీతక్క ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో యథేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాధనంతో కడుతున్న ఇండ్లను కాంగ్రెస్ నాయకులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. పథకాల అమలులో మంత్రి అనుచరులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారాలపై అక్కడి కలెక్టర్ స్పందించాలని డిమాండ్ చేశారు.



మోటకొండూర్ మండల కేంద్రంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలకు సర్దిచెబుతున్న పోలీసులు

## బీర్ల ఐలయ్యకు నిరసన సెగ

**పథకాలు కాంగ్రెస్ నాయకులకేనా అంటూ నిలదీసిన బీఆర్ఎస్ కార్యకర్తలు**

మోటకొండూర్, జూన్ 9: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రానికి సోమవారం వచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు నిరసన సెగ తగిలింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువవికాస్, ఇందిరమ్మ ఇండ్లు ఆ పార్టీ కార్యకర్తలకే వస్తున్నాయని మోటకొండూర్ బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని నిలదీశారు. పరిస్థితి గందరగోళంగా మారడంతో పోలీసులు కలగజేసుకొని సర్దిచెప్పారు. ప్రజావ్యతిరేక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ నిలిచిపోతుందని బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి ఎగ్గిడి కృష్ణ పేర్కొన్నారు.

## 15వరకు తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడి**

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ): ఉత్తరభారతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి మధ్యప్రదేశ్, విదర్భ మీదుగా తెలంగాణ వరకు సగటున సముద్రమట్టం నుంచి 0.9 కి.మీ ఎత్తులో ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే మరో ద్రోణి తమిళనాడు నుంచి కర్ణాటక మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు సగటు సముద్ర మట్టం నుంచి 3.1 కి.మీ నుంచి 4.5 కి.మీ మధ్యలో ఏర్పడిందని పేర్కొన్నది. వీటి ప్రభావంతో ఈనెల 15వరకు రాష్ట్రంలో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. సోమవారం కామారెడ్డి జిల్లా తడ్వాయి మండలంలో 8.31 మి.మీ, బిర్కూర్ 8.09 మి.మీ, సదాశివానగర్ 7.55 మి.మీ, జుక్కల్ 7.52 మి.మీ, రామారెడ్డి 6.94 మి.మీ, బిచ్కుందా 6.14 మి.మీ, కామారెడ్డి 5.87 మి.మీ, దోంగ్లీ 5.40 మి.మీ, మద్నూర్ 5.02 మి.మీ, నిజామాబాద్ జిల్లా పోతన్‌గల్ 5.85 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు తెలిపింది.

# సన్నాలకు బోనస్ ఇయ్యలేదు

- రైతులకు సర్కారు 1110 కోట్ల బకాయి
- ధాన్యం అమ్మి నెలైనా జమకాని డబ్బులు
- బోనస్ కోసం ఎదురుచూపులు

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ): రైతుల నుంచి సన్న వడ్లు కొనుగోలు చేసిన సర్కారు.. బోనస్ పైసలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. నెల గడుస్తున్నా ఒక్క రైతు ఖాతాలో కూడా నయా పైసా జమ కాలేదని మండిపడుతున్నారు. బోనస్ పైసలివ్వండి మహాప్రభో అంటూ రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. సంబంధిత దస్త్రం ప్రాసెస్‌లో ఉందని, అధికారులు చెప్తున్నారు. ఎప్పటిలోగా ఆమోదం పొందుతుందో స్పష్టత ఇవ్వడంలేదు. సన్నాలకు బోనస్ అంటూ అట్టహాసంగా ప్రచారం చేసుకున్న ప్రభుత్వ పెద్దలు, నిధులు మాత్రం విడుదల చేయడంలేదని రైతుసంఘాల నేతలు మండిపడుతున్నారు.

**ఖజానా డల్.. బోనస్ నిల్**

యాసంగిలో 72.42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు పౌరసరఫరాల సంస్థ ప్రకటించింది. ఇందులో 3.66 లక్షల మంది రైతుల నుంచి 22.20 లక్షల టన్నుల సన్న ధాన్యం సేకరించినట్టు పేర్కొంది. ఈ లెక్కల ప్రకారం క్వింటాలుకు రూ.500 చొప్పున రూ.1110.19 కోట్లు రైతులకు చెల్లించాలి. మద్దతు ధర పైసల కోసం బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొస్తున్నామని పౌరసరఫరాల సంస్థ అధికారులు చెప్తున్నారు. బోనస్ నిధులను మాత్రం ఆర్థికశాఖ విడుదల చేయాల్సి ఉంటుందని అంటున్నారు. కానీ ఖజానాలో నిధుల కొరత వల్ల జాప్యం జరుగుతున్నదని చేతులెత్తేస్తున్నారు.

**లెక్కలు దాచి గొప్పలు**

వడ్ల కొనుగోళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన లెక్కలపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ యాసంగిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసినట్టు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. 2020-21లో బీఆర్ఎస్ సర్కారు రికార్డు స్థాయిలో 92.39 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. కానీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటనలో ఆ ప్రస్తావనే లేదు. 2021-22 యాసంగిలో 50.90 లక్షల టన్నులు, 2022-23లో 59.77 లక్షల టన్నులు, 2023-24లో 47.19 లక్షల టన్నులు కొనుగోలు చేయగా ప్రస్తుతం తమ ప్రభుత్వం 72.42 లక్షల టన్నులు కొనుగోలు చేసిందని, ఇప్పటివరకు ఇదే ఘనమైన రికార్డు అని పేర్కొన్నారు. కానీ 2020-21 సంగతి చెప్పలేదు. మంత్రి తీరు హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. పాత లెక్కలు దాచి ఇదే రికార్డు అంటూ డబ్బా కొట్టుకోవడమేంటని రైతుసంఘాల నేతలు ఎద్దేవా చేశారు.



మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజన రైతులు


## భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

**మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట గిరిజనుల నిరసన**

మహబూబాబాద్ రూరల్, జూన్ 9 : గిరిజన భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన రైతులు బోడ రమేశ్‌నాయక్, భూక్యా శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట గిరిజన రైతులు నిరసన తెలిపి, అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహబూబాబాద్ మండల శివారులోని శనిగపురం రోడ్‌లో 275, 279 సర్వే నంబర్‌లోని 30 ఎకరాల గిరిజన రైతుల భూమిని అగ్రవర్ణానికి చెందిన కొందరు పెద్దలు ఆక్రమించారని ఆరోపించారు. రెవెన్యూ, మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో భవనాలు నిర్మించి విద్యాశాఖ నుంచి పర్మిషన్ లేకుండానే ప్రారంభించినట్టు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి పర్మిషన్ లేని స్కూల్‌ను రద్దు చేయాలని, పూర్తి విచారణ చేసి గిరిజన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# పెన్షన్ స్కీమ్‌కు మొండిచెయ్యి..?

- గ్రాట్యుటీ, అంతిమ సంస్కారాల ఖర్చు పెంపు
- కనిపించని పలు బోర్డు మీటింగ్ తీర్మానాలు
- ఆందోళన చెందుతున్న అర్చకులు, ఉద్యోగులు
- సంక్షేమ నిధి పోస్టర్‌ను విడుదల చేసిన మంత్రి కొండా సురేఖ




హైదరాబాద్, సిటీబ్యూరో, జూన్ 9 (నమస్తే తెలంగాణ): ఏన్నో ఏండ్లుగా పెన్షన్ స్కీమ్ కోసం ఎదురుచూస్తున్న దేవాదాయశాఖ పరిధిలో పనిచేస్తున్న అర్చక, ఉద్యోగులకు ప్రభుత్వం మొండిచెయ్యి ఇచ్చింది. ఇటీవల సెక్రటేరియట్‌లో అర్చక ఉద్యోగుల సంక్షేమ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నవీన్‌మిట్టల్ ఆధ్వర్యంలో బోర్డు మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా గ్రాట్యుటీ పెంపుతో పాటు, పెన్షన్ స్కీమ్, ఇన్సూరెన్స్‌కు సంబంధించి తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలపై అర్చక, ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. అయితే సోమవారం మంత్రి కొండా సురేఖ, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, కమిషనర్ వెంకట్రావు తదితర అధికారులతో కలిసి అర్చక, సంక్షేమనిధి పోస్టర్‌ను ఆమె రిలీజ్ చేయగా, ఈ పోస్టర్‌లో అవి లేకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. ఈ తీర్మానాలే కాకుండా బోర్డు మెంబర్లు ఆమోదం తెలిపిన కుమార అధ్యాపక, వృద్ధ పండితుల, విధవ పోషక, వేద పాఠశాల పథకాలన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని తెలుస్తోంది. దేవాదాయశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో జరిగిన సమావేశంలో చేసిన ఏకగ్రీవ తీర్మానాల్లో ఒక్క గ్రాట్యుటీ, అంతిమ సంస్కారాల ఖర్చుల పెంపు తప్ప.. మిగతావన్నీ గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్నవేనని అర్చక సంక్షేమ సంఘ ప్రతినిధులు పేర్కొంటున్నారు. పెన్షన్ స్కీమ్ కోసం ఎదురుచూస్తే ఆ ఊసేలేదని, తాము అడిగితే వివరాల సేకరణలో ఉన్నామని చెప్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇదేకాకుండా ఇంటి నిర్మాణానికి సంబంధించిన రుణాలను ట్రస్ట్‌ఫండ్ నుంచి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు. రెగ్యులర్ అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరం లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటీ పథకానికి నిరుడు చెల్లించిన రూ.4లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచారు. ఈ గ్రాట్యుటీ మొత్తం సదరు ఉద్యోగి బ్యాంక్ ఖాతాలో ఒకేసారి వారి సర్వీస్ కాలాన్ని బట్టి చెల్లిస్తామని అధికారులు తెలిపారు. ఎవరైనా అకాల మరణం చెందితే, వారి అంతిమ సంస్కారాల ఖర్చుల కోసం ఇప్పటి వరకు ఇచ్చిన రూ.20వేలను రూ.30వేలకు పెంచినట్టు పేర్కొన్నారు.




జగిత్యాలలోని ఆర్డీవో చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

## ఒరిజినల్ కాంగ్రెస్ పేరిట ఫ్లెక్సీలు

- మంత్రి లక్ష్మణ్ కుమార్ ఫ్లెక్సీల్లో కనిపించని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఫొటో
- తెరపైకి మరోసారి ఎమ్మెల్యే, మాజీ మంత్రి వివాదం

జగిత్యాల, జూన్ 9 (నమస్తే తెలంగాణ) : జగిత్యాల నియోజకవర్గ అధికార కాంగ్రెస్ పార్టీలో మరోసారి వర్గపోరు బహిర్గతమైంది. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన డాక్టర్ సంజయ్‌కుమార్ మధ్య ఆధిపత్యపోరు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ధర్మపురి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదివారం మంత్రిగా ప్రమాణస్వీకారం చేయగా.. ఆయనకు అభినందనలు తెలుపుతూ జగిత్యాల పట్టణంలోని ఆర్డీవో చౌరస్తా, పాతబస్టాండ్ తదితర కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. ఫ్లెక్సీల్లో ఒరిజినల్ కాంగ్రెస్ పేరిట ముద్రలు వేయడం అందరిని విస్మయానికి గురిచేయడంతోపాటు మాజీమంత్రి, ఎమ్మెల్యే వర్గీయుల మధ్య కొత్త వివాదానికి దారితీసినట్టయింది.

## లోకం పోకడ




## వానా కాలం

| | గరిష్ఠం | కనిష్ఠం |
|---|---|---|
| ఆదిలాబాద్ | 42.0°c | 22.9°c |
| ఖమ్మం | 40.0°c | 26.0°c |
| రంగారెడ్డి | 39.0°c | 21.8°c |
| నిజామాబాద్ | 38.0°c | 22.2°c |
| నల్లగొండ | 37.5°c | 22.4°c |
| కరీంనగర్ | 37.0°c | 28.0°c |
| వరంగల్ | 36.0°c | 27.0°c |
| మహబూబ్‌నగర్ | 35.0°c | 24.0°c |
| మెదక్ | 31.0°c | 20.0°c |
| హైదరాబాద్ | 30.2°c | 24.9°c |

Hindustan Unilever Limited

**కామారెడ్డి జిల్లాలో హిందుస్థాన్ యూనివర్ (HUL) ఆయిల్ పామ్ అభివృద్ధి అంకురార్పణ!**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి మరియు నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్- ఆయిల్ పామ్ (NMEO -OP) పథకం కింద హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ (HUL) కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ అభివృద్ధికి ముందడుగు వేస్తున్నది. రైతులతో కలిసి దగ్గరగా పనిచేయడానికి అవసరమైన మద్దతును అందించడానికి మరియు ఆయిల్ పామ్ సాగులో స్థిరమైన వృద్ధిని సాధించడానికి హిందుస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ (HUL) కట్టుబడి ఉంది. సమీప భవిష్యత్తులో వ్యూహాత్మకంగా అనుకూలమైన ప్రదేశంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయబడ్డాయి. ADVERTISEMENT

Hindustan Unilever Limited

**రిక్రూట్‌మెంట్ డ్రైవ్**

తెలంగాణలోని కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ విస్తరణ కార్యక్రమం కోసం హిందుస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ (HUL) కింది ఉద్యోగాల కోసం నియామకాలు చేపడుతోంది, ఇది ఆయిల్ పామ్ కోసం రైతు సమీకరణ కార్యక్రమం మరియు ప్రాంత విస్తరణ అమలు కార్యకలాపాలను నిర్వహించడానికి ఉద్దేశించబడింది.

**1. జనరల్ మేనేజర్, ఆయిల్ పామ్ - విస్తరణ: 1 సంఖ్య**
**అర్హత:** B.Sc లేదా M.Sc వ్యవసాయం / ఉద్యానవన శాఖ
**అనుభవం:** ఆయిల్ పామ్‌లో ఏరియా విస్తరణ అమలులో కనీసం 6 సంవత్సరాల అనుభవం, బృంద పర్యవేక్షణ.

**2. ఫీల్డ్ ఆఫీసర్: 6 సంఖ్య**
**అర్హత:** B.Sc లేదా M.Sc వ్యవసాయం / ఉద్యానవన శాఖ
**అనుభవం:** ఆయిల్ పామ్‌లో ఏరియా విస్తరణ అమలులో కనీసం 2 నుండి 3 సంవత్సరాల అనుభవం

**3. క్లస్టర్ ఆఫీసర్: 2 సంఖ్య**
**అర్హత:** B.Sc లేదా M.Sc వ్యవసాయం / ఉద్యానవన శాఖ
**అనుభవం:** ఆయిల్ పామ్‌లో ఏరియా విస్తరణ అమలులో కనీసం 4 నుండి 6 సంవత్సరాల అనుభవం

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా **hul.oilpalm@unilever.com** కు పంపవచ్చు. అన్ని నియామకాలు 3p ఏజెన్సీ ద్వారా ఆన్ బోర్డ్ చేయబడతాయి.

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (సదరన్ రీజియన్), చెన్నై**

**సంక్షిప్త ప్రకటన**

**విషయం: సెలక్షన్ పోస్ట్స్ 2025 క్రింద వివిధ ఉద్యోగాలకు నియామకం**

కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామినేషన్ (CBE) విధానంలో **ఫేజ్ XIII/2025/ సెలక్షన్ పోస్ట్స్** ద్వారా భారత ప్రభుత్వం యొక్క వివిధ మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్స్/ఆర్గనైజేషన్స్ కొరకు 2423 ఖాళీలు (తాత్కాలికం) తో 365 కేటగిరీల ఉద్యోగాలకు స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (SSC) నియామకాలను నిర్వహిస్తోంది. అర్హత ప్రమాణాలు, నియమ నిబంధనలు మరియు దరఖాస్తు నమూనా మొదలగు వాటితో సహా ప్రకటన వివరాలు కమిషన్ వెబ్‌సైట్ ssc.gov.in మరియు సదరన్ రీజినల్ ఆఫీస్ వెబ్‌సైట్ **sscsr.gov.in**లో లభిస్తాయి.

2. పైన తెలిపిన ప్రకటనలో SSC (సదరన్ రీజియన్), చెన్నైకు సంబంధించి 138 ఖాళీలతో 38 కేటగిరీల ఉద్యోగాలు ఉన్నాయి. ఇందులో 20 గ్రాడ్యుయేట్ లెవల్, 06 హైయర్ సెకండరీ లెవల్ మరియు 12 మెట్రిక్ లెవల్ పోస్టులు ఉన్నాయి.

3. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్‌కు అర్హత ఉన్న అందరు మహిళా అభ్యర్థులు మరియు SC/ST/ESM/PwD (OH/HH/VH/ ఇతరులు)కు చెందిన అభ్యర్థులకు ఫీజు మినహాయింపు కలదు.

4. అర్హత గల అభ్యర్థులు 02-06-2025 నుండి 23-06-2025 (23.00 గం.వరకు) కమిషన్ వెబ్‌సైట్ ssc.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చును. సదరు ఎగ్జామినేషన్ తాత్కాలికంగా 24 జూలై-04 ఆగస్టు 2025 వరకు నిర్వహించుటకు షెడ్యూల్ చేయబడినది.

**రీజినల్ డైరెక్టర్**
**SSC(SR), చెన్నై**

CBC 32203/11/0001/2526